# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 298 | వరంగల్ | గురువారం, 03 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




## ప్రజాల కోసం ఉద్యమిస్తాం..

- పోరాటాలు మాకు కొత్తమే కాదు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

2



### నాపై కాదు.. ముందు సీఎంపై

# చర్యలు తీసుకోండి

### ఖర్గేతో భేటీ అనంతరం కొండా సురేఖ ఫైర్

**పాలకుర్తి వాణి హైదరాబాద్ :** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మీడియా చిట్చాట్లో మాట్లాడిన ఆమె, తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందే సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్ఠానాన్ని డిమాండ్ చేశారు. తన కూతురు మాట్లాడిన దానికి తనపై చర్యలు తీసుకోవద్దని సురేఖ స్పష్టం చేశారు. మహిళలు స్వతంత్రంగా జీవించాలని రాహుల్ గాంధీ చెబుతుంటారని గుర్తు చేస్తూ, తన కూతురిని రెచ్చగొట్టినందుకే ఆమె విమర్శలు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. 'పార్టీలో బీసీలకు ఒక న్యాయం. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయమా?' అని సురేఖ తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. నా మీద అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు కూడా షోకాజ్ నోటీసులు ఇవ్వాలి, నా మీద ప్రెస్ మీట్ పెట్టిన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల వెనుక ఎవరున్నారో తెలుసు, అధిష్టానం వాళ్ల గురించి కూడా ఆలోచించాలి అని ఆమె అన్నారు. మీనాక్షి నటరాజ్ కు నేను చెప్పాల్సింది అంతా చెప్పను, నా కూతురికి పెళ్లైంది, తనకు తాను స్వతంత్రంగా మాట్లాడింది, తనను వద్దు అని చెప్పే అధికారం నాకు లేదు. ఆమె మాటలని సమర్ధించను లేను, తన జీవితం తన ఇష్టం అని ఆమె అన్నారు. నేను బీసీ మహిళా మంత్రిని, నా భర్త మున్నూరు కాపు,నేను పద్మశాలి కులం మా కులం ఓట్లు 16 శాతం ఉన్నాయి. నా మీద ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవు ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా నా శాఖను నిర్వహిస్తున్నానని ఆమె చెప్పారు. ఒకపక్క కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో ఒక్క మహిళా ఎమ్మెల్యే కూడా లేదు అని గొడవ నడుస్తుందని గుర్తు చేశారు.








2

### ప్రజలు బీఆర్ఎస్ నాయకులను

# నిలదీయండి : కడియం

# ప్రజాల కోసం ఉద్యమిస్తాం..

- **పోరాటాలు మాకు కొత్తమే కాదు**
- **మాజీ మంత్రి ఎర్రబెల్లి**





**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రజా సమస్యల పరిష్కరించటం కోసం, ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాలు పోరాటాలు చేస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరుప్పుల, కోడకండ్ల, పాలకుర్తి,* మండల BRS పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఒక మోసపూరిత పాలనా నడుస్తుంది బంగారు తెలంగాణ దిశగా పోతున్న తెలంగాణని మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం అని పాత రోజులు తీసుకువచ్చి కరెంట్ కష్టాలు, యూరియా కొరత,నీళ్ల సమస్యలతో మళ్ళీ తెలంగాణ వెనకబడి పోయిందని అన్నారు. ఎన్నికల వేల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అని 420 హామీలు అని ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి ఈ మోసపూరిత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తాం అని చెప్పి నేటికీ 1000 రోజులు అవుతున్న వాటిని అమలు చేయాలనే ధ్యాస లేదని తెలిపారు. సమావేశంలో బి ఆర్ఎస్ నాయకులు బబ్బురు శ్రీకాంత్ గౌడ్, పల్ల సుందరామిరెడ్డి, పసునూరి నవీన్ కుమార్, పుస్కూరి శ్రీనివాసరావు, నల్ల నాగిరెడ్డి, గాంధీ నాయక్, పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా క్రీడాకారులు సాధన చేయాలి : దూలం

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** క్రీడా పోటీల్లో గెలుపే లక్ష్యంగా క్రీడాకారులు నిరంతరం సాధన చేయాలని స్థానిక గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని ZPHS పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను MEO గ్రేస్ కజియా రాణితో కలిసి సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా MEO అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.. మండల స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తున్న PETలను అభినందించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడాకారులు ఓటమికి నిరుత్సాహ పడకుండా గెలుపే లక్ష్యంగా కష్టపడి సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాను ప్రసాద్, హైస్కూల్ హెచ్ఎం చంద్రమౌళి, PETలు సైదులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎందుకు నిరసనలు చేస్తుందో ప్రజలు నిలదీయాలి : కడియం

**పాలకుర్తి వాణి, లింగాలఘణపురం :** అక్కసుతో, అహంకారంతో బిఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై రెచ్చిపోయి మాట్లాడుతున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన లింగాల ఘనపూర్ మండల, గ్రామ, అనుబంధ కమిటీల పరిచయ కార్యక్రమం, మండల విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా నివాళులు అర్పించారు. రైతులు, పేద ప్రజల సంక్షేమానికి వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే గారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసనలు చేపట్టే ముందు బిఆర్ఎస్ పై కల్వకుంట్ల కవిత చేస్తున్న తీవ్రమైన ఆరోపణలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా సంపాదించిన డబ్బు ఇంకా లెక్కపెడుతున్నారని, కాళేశ్వరం కుంగిపోవడానికి హరిష్ రావు అవినీతే కారణం అని ఆరోపిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో లక్షల కోట్ల అవినీతికి పాల్పడి ఫామ్ హౌస్ లు, ప్యాలెస్ లు కట్టుకున్నారని ఆరోపించారు. ఇవాళ అధికారం కోల్పోయామనే అక్కసుతో వాళ్ళ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎందుకు నిరసనలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడి వంశీధర్ రెడ్డి, కిసర దిలీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాధం విజయ్ మనోహర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, సర్పంచులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, సమన్వయ కమిటీ సభ్యులు, బీఎల్ఏలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ స్మార్ట్ కార్డు పంపిణి కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద లబ్ధిదారులకు అందజేశారు. రేషన్ లబ్ధిదారులు సకాలంలో వచ్చి తమ స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకువెళ్లాలని డీలర్ రమేష్‌గౌడ్ కోరారు. రేషన్ స్మార్ట్ కార్డు సేవలను, లబ్ధిదారులు వినియోగించుకోవాలని అన్నారు.



## గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలం వల్మీడి గౌడ భవనంలో కల్లు గీతా కార్మిక గౌడ సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులంతా పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు కూటికంటి రామాంజనేయులు, ఉపాధ్యక్షులు తండ శ్రీనివాస్, కార్యదర్శి చేరుకు నరేందర్, కోశాధికారి రావుల భీమన్న ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు కూటికంటి సంజీవ, తండ శ్రీను (సోంమల్లు), చేరుకు సంపత్,మాచర్ల సైదులు, దూపతి సురేందర్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు సంఘం అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. సంఘ సభ్యులందరి సహకారంతో భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు.

## ఎంఈఓ రమేశ్‌ను శాలువాతో సత్కరించిన బీఆర్ఎస్వీ నాయకులు

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్‌ఘన్‌పూర్ మండల నూతన విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కుసుమ రమేష్ ని బీఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రంలోని ఎంఈఓ రమేష్ కి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్, యూత్ నాయకులు గుండె రంజిత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341